ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది : 13.05.2024 సమయం : 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణాలో లోక్ సభ ఎన్నికల పోలింగ్ స్వల్ప ఘటనల మినహా ప్రశాంతంగా కొనసాగుతోంది.
2. రాష్ట్రంలో మధ్యాహ్నం 11 గంటల సమయానికి 24.31 శాతం పోలింగ్ నమోదైంది.
3. పెద్ద ఎత్తున ఓటర్ చైతన్య కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ, హైదరాబాద్-సికింద్రాబాద్ నియోజవర్గాల్లో పోలింగ్ మందకొడిగానే జరుగుతోంది.
4. తెలంగాణాలో పలు గ్రామాల్లో స్థానిక సమస్యల పరిష్కారం కోరుతూ గ్రామస్తులు ఓటింగ్ ను బహిష్కరించారు.
5. ఆంధ్రప్రదేశ్ లో లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పలుచోట్ల ఘర్షణలు చోటుచేసుకున్నాయి.

లీడ్ పోలింగ్

నాల్గవ విడత లోక్ సభ ఎన్నికల్లో భాగంగా తెలంగాణాలో ఈరోజు పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. 17 లోక్ సభ నియోజకవర్గాల్లో ఉదయం మందకొడిగా ప్రారంభమైన పోలింగ్, క్రమంగా పుంజుకొని, చురుగ్గా కొనసాగుతోంది. 11 గంటల సమయానికి 24.31 శాతం పోలింగ్ నమోదైంది. చెదురుమదురు స్వల్ప ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోందని రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ రవిగుప్తా తెలిపారు. పోలింగ్ శాతం పెరిగేలా ఓటర్లంతా పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చి, ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎన్నికల సంఘం విజ్ఞప్తి చేసింది. ఉదయం పోలింగ్ ప్రారంభంలో కొన్ని చోట్ల ఈ.వి.ఎమ్ లు మొరాయించినప్పటికీ, ఇంజినీర్లు వాటిని సకాలంలో సరిచేశారు. అలాగే పలు జిల్లాల్లో చిరుజల్లుల మధ్యే పోలింగ్ ప్రారంభమైంది. రాష్ట్రంలో పలు పోలింగ్ కేంద్రాల్లో సీనియర్ సిటీజన్లు, కొత్తగా ఓటు హక్కు పొందిన యువత ఉత్సాహంగా ఓటింగ్ పాల్గొంటున్నట్టు వార్తలందుతున్నాయి. పలుచోట్ల వృద్ధులు, వికలాంగులు సహాయకులతో వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం 17 నియోజకవర్గాల్లో 525 మంది అభ్యర్థులు పోటీలో వున్నారు. వీరిలో 50 మంది మహిళలున్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బి.ఆర్.ఎస్ అన్ని స్థానాల్లో పోటీలో వున్నాయి. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో 45 మంది పోటీలో ఉన్నారు. అతి తక్కువగా ఆదిలాబాద్లో 12 మంది బరిలో నిలిచారు.

డెస్క్

ఇన్సిడెంట్స్

కొన్నిచోట్ల రాత్రి కురిసిన వర్షం, గాలులకు విద్యుత్ సరఫరా లేక చీకట్లోనే పోలింగ్ మొదలైంది. ఖమ్మం జిల్లాలోని ఏన్కూరు మండలం రాయమాదారంలో గ్రామస్తులు ఎన్ ఎస్ పి కాలువపై వంతెన కోసం డిమాండ్ చేస్తూ పోలింగ్ను బహిష్కరించారు. యాదాద్రి జిల్లా పోచంపల్లి మండలం కనుముక్కలలో తడిసిన ధాన్యం కొనుగోలు పై స్పష్టమైన హామీ ఇస్తేనే ఓటు

వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వెళతామని నిరసన చేపట్టారు. నాగర్ కర్నూల్లోని బల్మూర్ మండలం మైలారంలో మైనింగ్ ఎన్వోసీ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు ఎన్నికలను బహిష్కరించారు. రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని కొడిచెర్ల గ్రామతాండ వాసులు తమకు ప్రత్యేక పోలింగ్ బూత్ ఏర్పాటు చేయకపోవడాన్ని నిరసిస్తూ, రోడ్డుపై బైఠాయించారు. కొత్తూరు తహసీల్దార్ రవీందర్ రెడ్డి నచ్చచెప్పిన తరువాత వారు ఓటింగ్ లో పాల్గొన్నారు. కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం లచ్చగూడెంలో గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజలు ఓటింగ్ ను బహిష్కరించారు. కొత్తగూడెంలోని అశ్వారావు పేట, నెహ్రూ నగర్ లో పోలింగ్ విధుల్లో వున్న శ్రీకృష్ణ అనే ఉద్యోగి గుండెపోటు మృతి చెందారు. ఆయన కొత్తగూడెం జిల్లా చుంచుపల్లిలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు.

డెస్క్ / పిటిసీస్

హైదరాబాద్ - సికింద్రాబాద్

హైదరాబాద్ – సికింద్రాబాద్ నగరాల్లో పోలింగ్ సరళిపై మా ప్రతినిధి లక్ష్మి అందిస్తున్న వివరాలు... (వాయిస్ కాస్ట్)

ఎమ్.ఎస్.ఎల్

పెద్దపల్లి- బైట్

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లొ పోలింగ్ సరళి పై మా విలేకరి సంపత్ కుమార్ అందిస్తున్న వివరాలు (సౌండ్ బైట్)

పిటిసి కరీంనగర్

ఖమ్మం-పోలింగ్ బైట్

ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఉదయం 11 గంటలకి 32 శాతం పోలింగ్ నమోదయింది. టిఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో పోలింగ్ నాలుగు గంటలకు ముగియనుంది. మా విలేకరి రమేష్ అందిస్తున్న వివరాలు..... (సౌండ్ బైట్)

పిటిసి ఖమ్మం

మహబూబాబాద్

మహబూబాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో 11 గంటల సమయానికి 30 శాతం పైగా పోలింగ్ నమోదైంది. నియోజకవర్గంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన ములుగు, ఇల్లందు, పెనపాక, భద్రాచలం అసెంబ్లీ సెగ్మెంట్లలో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగుస్తుంది. మా విలేకరి పురుషోత్తం అందిస్తున్న వివరాలు... (సౌండ్ బైట్)

పిటిసి మహబూబాబాద్

ప్రముఖులు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్లో  ఓటుహక్కును వినియోగించుకున్నారు. హైదరాబాద్ ఓబుల్‌రెడ్డి పాఠశాలలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు దంపతులు ఓటేశారు. ఎస్ఆర్నగర్లో సీఈవో వికాస్రాజ్ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ కూడా ఎస్సార్నగర్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు సిద్దిపేట లోని చింతమడకలో ఓటుహక్కును

వినియోగించుకున్నారు. హైదరాబాద్ బర్కత్పురాలో కిషన్రెడ్డి దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కరీంనగర్ జిల్లాలోని జ్యోతినగర్లో బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ ఓటేశారు. అలాగే మేడ్చల్లోని పూడూరులో బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్, వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎర్రబెల్లి దయాకర్రావు దంపతులు ఓటు వేశారు. సంగారెడ్డి జిల్లా జోగిపేటలో మంత్రి దామోదర రాజనర్సింహ, వరంగల్ లోని వంచెనగిరిలో మంత్రి కొండా సురేఖ ఓటు హక్కు వినియోగించుకున్నారు. నల్గొండలోని ఎమ్వీఆర్ హై స్కూల్లో గుత్తా సుఖేందర్రెడ్డి దంపతులు ఓటు వేశారు. చేవెళ్లలోని గొల్లపల్లిలో బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

డెస్క్ / పిటిసీ

మల్కాజ్ గిరి

మల్కాజ్ గిరి లోక్ సభ నియోజకవర్గంలో మధ్యాహ్నానికి 19 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. మా విలేకరి ఎమ్.వి.ఆర్. శర్మ వివరిస్తున్న వివరాలు...

(సౌండ్ బైట్)

పిటిసి మల్కాజ్ గిరి

జగిత్యాల

జగిత్యాలలో పలువురు కొత్త ఓటర్లు ఉత్సాహంగా ఓటింగ్ పాల్గొన్నారు. వారు ఆకాశవాణితో మాట్లాడుతూ....

(సౌండ్ బైట్స్)

పిటిసి జగిత్యాల

ఆంధ్రప్రదేశ్

ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీతోపాటు లోక్‌సభ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పులివెందుల భాకరాపురం జయమ్మ కాలనీలోని పోలింగ్ కేంద్రంలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటేశారు. టి డి పి అధినేత చంద్రబాబు ఉండవల్లి లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. జనసెన అధినేత పవన్ కళ్యాణ్ మంగళగిరి లో ఓటు వేశారు. కాగా పలుచోట్ల ప్రత్యర్థి పార్టీల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నట్లు సమాచారం.

డెస్క్

జహీరాబాద్

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోంది. 11 గంటల సమయానికి దాదాపు 32 శాతం పోలింగ్ నమోదైంది.

పిటిసి సంగారెడ్డి

కంటోన్మెంట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక పోలింగ్ కూడా చురుగ్గా కొనసాగుతోంది. బి.ఆర్.ఎస్ అభ్యర్థి నివేదిత కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. మధ్యాహ్నానికి దాదాపు 20 శాతం పోలింగ్ నమోదైంది.

డెస్క్

కామారెడ్డి

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 11 గంటల సమయానికి దాదాపు 32 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. జిల్లాలో పలువురు ట్రాన్స్ జెండర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

పిటిసి రాజన్న సిరిసిల్ల

సినీ ప్రముఖులు

హైదరాబాద్‌లో పలువురు సినీ నటులు  కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించు కున్నారు. జూబ్లీహిల్స్‌లో మెగాస్టార్ చిరంజీవి,  నటుడు జూనియర్ ఎన్టీఆర్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించు కున్నారు. అల్లు అర్జున్ ఫిల్మ్‌నగర్‌లోని పోలింగ్ కేంద్రంలో ఓటేశారు. సికింద్రాబాద్ పద్మారావునగర్ వాకర్స్ టౌన్హాల్లో ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల తన కుటుంబ సమేతంగా ఓటు వేశారు. నానక్‌రామ్‌గూడాలో హీరో నరేష్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

డెస్క్

ప్రముఖులు

నాగర్ కర్నూల్ లోని గుండూరులో బీజేపీ అభ్యర్థి భరత్ ప్రసాద్,  అలంపూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పసుమాములలో బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ ఓటుహక్కును వినియోగించుకున్నారు. నిజామాబాద్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ దంపతులు ఓటు వేశారు. మహబూబాబాద్ మాదాపురంలో ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి, హనుమకొండ టీచర్స్ కాలనీలో వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య, సూర్యాపేట జిల్లా

గుండ్లపల్లిలో నల్గొండ బీజేపీ అభ్యర్థి సైదిరెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి జిల్లా కేంద్రంలోని పోలింగ్ బూత్ లో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. బిజెపి అభ్యర్థి DK అరుణ మహబూబ్‌నగర్ టీచర్స్ కాలనీలోని బూత్ నంబర్ 113 లో ఓటు హక్కు వినియోగించు కున్నారు. ములుగు జిల్లా జగ్గన్నపేటలో మంత్రి సీతక్క, నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఓటు వేశారు. సికింద్రాబాద్లోని మోండా మార్కెట్లో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ ఓటు వేశారు. పటాన్చెరులోని చిట్కుల్లో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ఓటుహక్కును వినియోగించుకున్నారు. హైదరాబాద్ నందినగర్లో కుటుంబ సభ్యులతో కలిసి బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, సిద్దిపేటలో మాజీ మంత్రి హరీశ్రావు ఓటు వేశారు. వట్టిపల్లి జైన్హిల్స్లో ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఓటు వేశారు. హైదరాబాద్ బిజెపి అభ్యర్థి మాధవిలత మహేంద్ర హిల్స్ లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ముషీరాబాద్ లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రశంసన్ నగర్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఓటు వేశారు. జి హెచ్ ఎం సి కమిషనర్ , జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ మాదాపూర్ లో ఓటు వేశారు.

డెస్క్ / పిటిసీ